నేటి దినపత్రిక
# సూర్య
## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం | 3 | మార్చి | 2024 | పేజీలు : 10



### వేయి స్తంభాల ఆలయంలో
## మహాశివరాత్రి పోస్టర్ ఆవిష్కరణ

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు
- అన్ని శాఖల సమన్వయంతో వేడుకలను విజయవంతం చేస్తాం
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



2 లో




# కొలిక్కి వచ్చేనా...!

- అభ్యర్థుల ఎంపికపై పార్టీల కసరత్తు
- బీజేపీ తొలి జాబితాలో చోటు దక్కని వరంగల్, మానుకోట
- ఎంపి స్థానాలను గెలుచుకునేందుకు వ్యూహాలు
- ఎంపి టికెట్ల కోసం ఆశావహులు క్యూ

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 02, మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికలకు ప్రధాన పార్టీలు కసరత్తు ముమ్మరం చేశాయి. త్వరలో సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూల్ వెలువడుతుందన్న అంచనాల నేపథ్యంలో గెలుపు గుర్రాలను ఎంపిక చేసే పనిలో ప్రధాన పార్టీల నేతలు దృష్టి సారించడమే కాకుండా అభ్యర్థులను ప్రకటించడానికి సిద్ధమవుతున్నారు. బిజేపి తొలి జాబితా ప్రకటించిన అందులో వరంగల్, మానుకోట స్థానాలకు అభ్యర్థులను ప్రకటించలేదు. రెండో జాబితా కోసం ఎదురు చూడక తప్పడం లేదు. ఇక రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో అధికార కాంగ్రెస్, బిజేపి, బీఆర్ఎస్ గెలుపు వ్యూహాలను రచిస్తున్నాయి. విలక్షణ తీర్పులకు పేరు మిగతా 2లో..

# సమాజంలో మహిళల పాత్ర చాలా గొప్పది

- రాజీవ్ గాంధీ అమలు చేసిన రిజర్వేషన్ వల్లనే తాను ఎంపిపి అయినాను
- యుపిఎ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చట్ట సభల్లోనూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు
- అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ




హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 02, మేజర్ న్యూస్: సమాజంలో మహిళల పాత్ర చాలా గొప్పదని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ , దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఎలక్ట్రిసిటి వువెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మింట్ కాంపౌండ్ ప్రాంతంలోని టిఎస్ ఎన్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరైన్నారు మిగతా 2లో..



## తొర్రూర్‌లో బిజెపి విజయ సంకల్ప యాత్ర బహిరంగ సభ

ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఈటల రాజేందర్

8 లో

### భద్రకాళి అమ్మ వారిని దర్శించుకున్న టాలీవుడ్ హిరో గోపీచంద్



6లో..

# కొలిక్కి వచ్చేనా...!



మొదటి పేజీ తరువాయి..

పొందిన ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రత్యేక పేరుంది. ఈ నేపథ్యంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్, మానుకోట స్థానాలలో నెలకొన బోయే పోటీపై వివిధ వర్గాల్లో అసక్తి నెలకొంది. శాసన సభ నియోజకవర్గాల్లో వచ్చిన ఫలితాలను ఓట్ల శాతాన్ని బేరీజు వేసు కుంటున్నారు. ఇక్కడ పోరు ద్విముఖమా... త్రిముఖమా అనే అంశంపై ఆయా వర్గాల్లో చర్చ జోరుగా సాగుతుంది. అయితే రాష్ట్రంలో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఊపుమీదుంది. ఈ క్రమంలో రెండు ఎంపి స్థానాలైన వరంగల్, మానుకోట ఎంపి స్థానాలను చేజిక్కించుకు నేందుకు బిజేపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పావులు కదుపుతున్నారు. షెడ్యూల్ వెలువడటానికి ముందే అభ్యర్థులను ఎంపిక చేసేలా ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

## నియోజకవర్గాల్లో రాజకీయ వేడి....

పార్లమెంట్ ఎన్నికలకు గడువు దగ్గర పడుతున్న కొద్ది రాజకీయ పార్టీల నాయకులకు చేతి నిండా పనే. ఎంపి ఎలక్షన్స్ పై ఎలాంటి ప్రకటన వెలు వడకుండానే నియోజకవర్గాల్లో రాజకీయ వేడి రాజుకుంటోంది. ముఖ్యంగా వ్యూహ ప్రతి వ్యూహాల కు పెట్టింది పేరైన ఉమ్మడి వరంగల్‌లో రాజకీయ చర్చలు జోరందుకుంటున్నాయి. టికెట్ రేసులో హామీలు లభించిన నాయకులు ప్రత్యర్థి ఎవరైతే ఏం చేయాలనే సమీకరణల్లో మునిగి పోతుంటే .... ఇంకా తమ పార్టీల పెద్దల సాయంతో టికెట్ ఖాయం చేసుకు నేందుకు ఎవరికి వారే తమ దైన శైలిలో పావులు కదుపుతున్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను ప్రధాన పార్టీ లు ప్రతిష్టా త్మకంగా తీసుకోవటంతో టికెట్ ఆశించే వారి మధ్య పోటీ కూడా తీవ్ర స్థాయిలో ఉంది. వ్యూహ ప్రతి వ్యూహాలతో ఎంపి స్థానా లపై దృష్టి సారించారు. ఎంపి స్థానాల పరిధిలో ఆయా శాసన సభ సెగ్మెంట్ వారీగా కుల సమీకరణలు, ఇ తరాత్ర ప్రభావితం చేయనున్న వర్గాలు, వివిధ అంశాల వారీగా అభిప్రా యాలు సేకరిస్తున్నారు.

## పట్టు సాధించేందుకు....

అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిరాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అదే ఊపు కొసాగించాలని భావి స్తుంది. అభ్యర్థుల ఎంపికపై జూబ్లీహిల్స్ లోని పిసిసి , సీఎం రేవంత్ రెడ్డితో తాజాగా స్క్రీనింగ్ కమిటీ సమావేశమైంది. ఒక్కో స్థానానికి మూడు నుంచి నాలుగు పేర్లతో కూడిన జాబితా సిద్దం చేసినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆ జాబితాలో అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఏఐసీసీ, పీసీసీ స్థాయిలో ఇచ్చిన హామీలు, కొత్తగా పార్టీలో చేరిన నేతలను దృష్టిలో పెట్టుకొని అభ్యర్థుల ఎంపిక పై స్క్రీనింగ్ కమిటీ విస్తృతంగా చర్చించినట్లు తెలిసింది. మానుకోట నుంచి బలరాం నాయక్ పేరు ను ప్రతిపాదించినట్లు పార్టీ నేతలు పేర్కొంటున్నారు. వరంగల్ ఎంపి స్థానం నుండి పోటీ తీవ్రంగా ఉంది. దీంతో అభ్యర్థుల జాబితాలు పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీకి పంపించింది. కేంద్ర ఎన్నికల కమిటీ ఆ జాబితాను పరిశీలించి అభ్యర్థుల ఎంపిక ను అధికారికంగా ప్రకటించనుంది.

## మోదీ ఇమేజ్‌తో గట్టెక్కాలని....

ప్రధాన మోది వరుసగా మూడోసారి ప్రధాని కావాలంటే ఇక్కడ నుంచి గెలుపు తప్పని సరి అంటూ ప్రచారం చేస్తూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకా లతో గెట్టెక్కాలని బిజేపి భావిస్తోంది. కేంద్రంలో మూడో సారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా కమలం పార్టీ పార్లమెంట్ ఎన్నికల కోసం సిద్దమైంది. వరంగల్, మహబాద్ స్థానాలపై ప్రత్యేక దృష్టి సారిం చినట్లు తెలిసింది. అయితే బిజేపి ప్రకటించే మొదటి జాబితాలో రెండు స్థానాల కు అభ్యర్థులను ప్రకటించలేదు. రెండో జాబితా కోసం ఎదురు చూడక తప్పడం లేదని పార్టీ నేతలు భావిస్తున్నారు. అయితే వరంగల్ నుండి రిటైర్డ్ ఐపిఎస్ తో పాటు బీఆర్ఎస్ నుండి కీలకమైన వ్యక్తి కూడా టికెట్ పై అసక్తి కనబరుస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. అంతే కాకుండా ఎన్ఆర్ఐ తో పాటు మరి కొందరు పోటీపై అసక్తి కనబరుస్తున్నారు. మాను కోట ఎంపి స్థానం నుండి వివిధ వర్గాల పేర్లు వినబడుతున్నాయి. ఈ నేప థ్యంలో ఎవరికి వారే టిక్కెట్ల కోసం వారి మార్గాల ద్వారా ప్రయత్నాలు చేస్తున్నారు.

## బీఆర్ఎస్‌లో....

బీఆర్ఎస్‌లో సిట్టింగ్ అభ్యర్థులు మళ్లీ తమకే అవకాశం ఇవ్వాలంటూ అధిష్టానం ను కోరుతున్నారు. ఈసారి కొత్త వారికి ఇస్తారా ..... పాత వా రికి ఇస్తారా అనే దానిపై అధిష్టానం ఖచ్చితమైన హామి ఇవ్వలేదని పార్టీ లో చర్చలు కొనసాగుతున్నాయి. అయితే వరంగల్ ఎంపి స్థానం పై మా జీ ఎమ్మెల్యే పోటీకి అసక్తి కనబరుస్తున్నారని పోటీ నేతలు పేర్కొంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారం కోల్పోయినప్పటికి బీఆర్ఎస్ తన కేడర్ ను పార్లమెంట్ ఎన్నికలకు సిద్దం చేస్తోంది. రాష్ట్రంలో అధికా రంలోకి రాలేదని నిరుత్సాహానికి గురి కావద్దని చెబుతూనే క్యాడర్ లో భరోసా నింపుతోంది. గత ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండు ఎంపి స్థానాలను బీఆర్ ఎస్ గెలుచుకున్న విషయం విదితమే. అయితే బిజేపి, కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించిన తరువాతే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటిస్తారనే వ్యాఖ్యలు రాజకీయ నేతలు వ్యక్తం చేస్తున్నారు.



### వేయి స్తంభాల ఆలయంలో

## మహాశివరాత్రి పోస్టర్ ఆవిష్కరణ

హనుమకొండ టౌన్, మార్చి 2, మేజర్ న్యూస్: హనుమకొండలోని చారిత్మాకమైన రుద్రేశ్వర వెయ్యి స్తంభాల దేవాలయంలో ఈనెల 8న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసే కార్యక్రమాల పోస్టర్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో చారిత్రాత్మకమైన వేయి స్తంభాల దేవాలయంలోని రుద్వేశ్వర స్వామికి మహాశివరాత్రి రోజున భక్తులు దర్శించుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం తరపున చేస్తామని అన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ మాట్లాడుతూ మహాశివరాత్రి వేడుకలను అత్యంత వైభవంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహిస్తామని తెలిపారు. మహాశివరాత్రి రోజు శివ కళ్యాణం, లింగో ద్భావ కాలంన మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, శ్రీ రుద్రేశ్వరి రుద్రేశ్వర స్వామి వారి కళ్యాణం కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు భక్తులు స్వామివారిని దర్శించుకుని ఎలా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ మహా పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ఆవరణంలో సంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. శివరాత్రి రోజున శివుని దర్శనం చేసుకొని శివుని అనుగ్రహానికి పాత్రులు కావాలని భక్తులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ ఏసీపీ కొత్త దేవేందర్ రెడ్డి, సిఐ సతీష్, కార్పొరేటర్ తోట వెంకన్న, ఆలయ ఈవో వెంకన్న, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో మహిళల పాత్ర చాలా గొప్పది

మొదటి పేజీ తరువాయి..

వేదిక ప్రాంగణానికి చేరుకున్న మంత్రి కొండా సురేఖ కు విద్యుత్ శాఖ మహిళా ఉద్యోగులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ కేక్ కట్ చేసి మహిళా ఉద్యోగులకు అంత ర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ అక్కగా, చెల్లిగా , భార్యగా, తల్లిగా ఈ సమాజంలో మహిళల పాత్ర చాలా గొప్పదని అన్నారు. ప్రతి వ్యక్తి మహిళల పట్ల గౌరవ మర్యాదలతో వ్యవహరించాలని సూచించా రు. భర్త భార్యకు సరైన గౌరవం ఇస్తేనే అతనికి సమాజంలో గౌరవం లభిస్తుందని అన్నారు. నాడు ప్రధాని రాజీవ్ గాంధీ అమలు చేసిన రిజర్వేషన్ల వల్ల నే తాను ఎంపిపి అయి తరువాత కాలంలో ఎమ్మెల్యే , మంత్రిగా ప్రస్థానం సాగిస్తున్నానని మంత్రి తెలిపా రు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో యుపిఎ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చట్ట సభల్లోనూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తూ మహిళా సాధికారతకు నిజమైన అర్థాన్ని అచరణలో చూపిస్తామని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.








## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

# మెగా డీఎస్సీ సంబరాలు




మహబూబాబాద్ టౌన్,మార్చి02, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రాల్లోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ ప్రకటించిన సందర్భంగా శనివారం టపాకాయలు కాల్చి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎన్నడూ కూడా మెగా డీఎస్సీ నిర్వహించకుండా



ప్రశ్న పత్రాలను అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని అలాగే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం చదువుకొని ఉత్తమ మార్కులు సాధించిన మెరిట్ స్టూడెంట్స్ కి కచ్చితంగా జాబు వచ్చే విధంగా ప్రక్రియను చేపడుతామని ఎలాంటి పైరవిలు లేకుండా కష్టపడి చదివిన విద్యార్థులకు కచ్చితంగా జాబు వర్తించేలా చేస్తామని. బీఆర్ఎస్ పాలనలో ప్రశ్న పత్రాలను బటానీలకు అమ్ముకునే విధంగా విద్యార్థుల భవిష్యత్తుల తోటి ఆడుకోవడం చాలా దుర్మార్గం అని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో తో ఉండాలని పట్టుదలతో చదివి వారి యొక్క జీవిత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు.



## స్పీకర్ శ్రీపాదరావుకు ఘన నివాళి



ఏటూరునాగారం మార్చి 2మేజర్ న్యూస్ సూర్య: ఐటీడీఏ లోని కాన్ఫరెన్స్ హాల్లో మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 87వ జయంతి ఉత్సవాలను శనివారం రోజున అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిడి పోచం, ఏ.వో. రఘు, ఎస్..ఓ రాజ్ కుమార్,తో పాటు వివిధ శాఖల అధికారులు, హాజరై, శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిడి పోచం మాట్లాడుతూ శ్రీపాదరావు కాటారం మండలం ధన్వాడ సర్పంచ్ నుంచి అంచలంచెలుగా ఎదిగి ప్రజల గుండెల్లో నిలిచారని పేర్కొన్నారు. పలుమార్లు ఎమ్మెల్యేగా పనిచేసి మంథని నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని తెలిపారు. స్పీకర్ గా అత్యుత్తమంగా విధులు నిర్వర్తించి, ఆ పదవికే వన్నెతెచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో సంక్షేమంతో

# ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తారు

### మొగుళ్ళపల్లి ఎంపీటీసీ ఎర్రబెల్లి వనిత-పున్నం చందర్ రావు

మొగుళ్ళపల్లి మార్చ్ 2 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో సంక్షేమతో పాటు..ప్రజలు అభివృద్ధి చెంది సుఖసంతోషాల తో జీవిస్తారని మొగుళ్ళపల్లి ఎంపీటీసీ ఎర్రబెల్లి వనిత-పున్నం చందర్ రావు అన్నారు. శనివారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గృహ జ్యోతి పథకం కింద ప్రవేశపెట్టిన 200 యూనిట్లు ఉచిత విద్యుత్ తో పాటు..మహాలక్ష్మి పథకం కింద ప్రవేశపెట్టిన రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ ఎర్రబెల్లి వనిత-పున్నం చందర్ రావు మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల హామీ అమల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండో రోజే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చేయూత పథకం కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచి ప్రజాసంక్షేమం పట్ల చిత్తశుద్ధిని చాటుకుంటున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిడిసిల్ల ఎంపీటీసీ దండ వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆకుతోట కుమారస్వామి, గుండారపు



తిరుపతి, ఎలేటి నరసింహారెడ్డి, దేవునూరి నరేష్, పాలంపల్లి శంకర్ తదితరులున్నారు.

## పట్టణ శివారులో త్రాగునీటి సమస్యలును పరిష్కరించాలి



మహబూబాబాద్ టౌన్,మార్చి02, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని నారాయణ నగర్ కాలనీలో చాలా రోజులనుండి ప్రజలు త్రాగునీటి సమస్యలు చాలా తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని శనివారం సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య ఆధ్వర్యంలో కాలనీ వాసులు మున్సిపాలిటీ డిఈ ఉపేందర్ ప్రజా సమస్యలును పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా డిఈ స్పందిస్తూ మంచినీటి సమస్య త్వరలో లోనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి కాలనీవాసులు తదితరులు పాల్గున్నారు

# మార్చి 4న జరిగే అవిశ్వాస తీర్మాన ప్రక్రియలో లోతుగా చర్చించాలి - సిపిఐ




మహబూబాబాద్ టౌన్,మార్చి02, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ మున్సిపాలిటీ అధికార బిఆర్ఎస్ పాలకపక్షంపై మున్సిపల్ చైర్మన్ ,వైస్ చైర్మన్ లపై, అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టని రాజకీయాలకు అతీతంగా మెజారిటీ కౌన్సిలర్లు అందరం వివిధ సందర్భాలలో రెండు మూడు దఫాలుగా చర్చించడం జరిగిందని ఆ చర్చల్లో సిపిఐ పక్ష కౌన్సిలర్లుగా పాల్గొనడం జరిగిందని కానీ అందుకు భిన్నంగా కేవలం ఒక బిఆర్ఎస్ వైస్ చైర్మన్ ను దించి మరొక బిఆర్ఎస్ కౌన్సిలర్ నే బిఆర్ఎస్ వైస్ చైర్మన్ గా చేసే ప్రస్తుత రాష్ట్ర, స్థానికంగా మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తప్పుడు సంకేతాలు వెళ్లే పరిస్థితి ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారది అన్నారు శనివారం మామిండ్ల సాంబలక్ష్మి అధ్యక్షతన జరిగిన సిపిఐ ఆర్గనైజేషన్ కమిటీ సమావేశంలో పాల్గొని బి . విజయ సారథి మాట్లాడుతూ అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ సమావేశం వీరభవన్ లో జరిగింది. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ చేసిన అన్ని ముఖ్య వ్యవహారాల్లో ప్రస్తుత చైర్మన్ ,వైస్ చైర్మన్ లతో పాటు మరికొందరు బిఆర్ఎస్ కౌన్సిలర్ల పాత్ర ఉందని ప్రజల్లో బలమైన విస్తృత చర్చ ఉందని అన్నారు ఈ క్రమంలో మార్చి 4న జరిగే అవిశ్వాస తీర్మాన ప్రక్రియలో పాల్గొనే విషయమై మరింత లోతుగా చర్చించి రేపు తగిన నిర్ణయాన్ని సిపిఐ పార్టీ పక్షాన వెల్లడిస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి, 36వ వార్డు కౌన్సిలర్ బి నీరజారెడ్డి ధర్మన్న, పెరుగు కుమార్ రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, నర్రా శ్రావణ్, వెలుగు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



## కరెంట్ మీటర్ రీడింగ్ తీసి గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

తొర్రూర్ మార్చ్ 02 మేజర్ న్యూస్ ,(సూర్య): తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత గృహజ్యోతి విద్యుత్ పథకాన్ని అధికారులతో కలిసి ప్రారంభించిన పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల .యశస్విని రెడ్డి. పథకాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తక్కువ సమయంలోనే ప్రజలకు ఉపయోగపడే పథకాలను ప్రారంభిస్తున్నాం.కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తాం ఎన్ని అడ్డంకులు ఎదురైన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఎమ్మెల్యే యశస్వి రెడ్డి అన్నారు.ప్రజా ప్రతినిధులు తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి. రామచంద్రయ్య వైస్ చైర్మన్. జినుగు ..సురేందర్ రెడ్డి, ఒకటవ వార్డు కౌన్సిలర్ భూసాని రాము, తొర్రూర్ పట్టణ .కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు .సోమ రాజశేఖర్, తూనం ..శ్రవణ్ కుమార్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

### మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య



కేసముద్రం, మార్చి 2, మేజర్ న్యూస్ (సూర్య): మహబూ బాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 16న నిర్వహించే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య కోరారు. కేసముద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ లోక్ అదాలత్ లో మహబూబాబాద్ రూరల్ సర్కిల్ పరిధిలోని కేసముద్రం, మహబూబా బాద్ రూరల్, కురవి మండలాలకు చెందిన పెండింగ్ లో ఉన్న కేసులకు సంబంధించిన వారు ఇరువర్గాలు రాజీ పడే అవకాశం ఉందని తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఐ సర్వయ్య కోరారు.సీఐ వెంట కేసముద్రం ఎస్ఐ ఎం.వంశీధర్ ఉన్నారు.

## ఖాదర్ పేటలో స్వయం పరిపాలన



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదులలో తోటి విద్యార్థులకు విద్యాబుద్ధులు అందించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. జిల్లా విద్యాశాఖ అధికారిగా సాధు మేధా, మండల విద్యాశాఖ అధికారిగా బొమ్మ కంటి రాజేష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా కొంకటి వెన్నెల, ఉపాధ్యాయులుగా బిల్ల సుస్మిత, పసునూరి మహోన్నత,పల్లవి, మేడిద అశ్విత, మంద అశ్విత పిఈటిగా సాదు అక్షయ ప్రియ, అటెండర్ గా బొమ్మ కంటి మింటులు వ్యవహరించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ సుందర్ యాదవ్, వరగంటి వెంకటేశ్వర్లు, ఈక నర్సయ్య, ఉమాశంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



కేసముద్రం, మార్చి 2, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలోని కల్వల ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠములు బోధించారు.అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశానికి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు బండారు నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ...ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందుతా యని అన్నారు. ఎంఈఓ గా శేకిడి వరుణ్ తేజ్, హెచ్ఎంగా అరిపెల్లి ఉషశ్రీ వ్యవహరించగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం చిలుక నాగయ్య, రౌతు లక్ష్మీనారాయణ, గట్ల గోవర్ధన్, ఒంటెల సుమలత,చాపర్తి స్వరూప,పారుపల్లి ఉమేశ్వర్,సాంబరాజు, శ్రీమతి తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**యుపీఎస్ అన్నారంలో...**

మండలంలోని యుపీఎస్ అన్నారంలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠములు బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తుల శ్రీధర్ మాట్లాడుతూ.. విద్యార్థులలో నిగూఢంగా ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.పాఠశాల హెచ్ఎం గా తపస్య, జిల్లా



కలెక్టర్ గా నజీమా, డీఈవోగా రాజేష్ వ్యవహరించగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కాగా బోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం బత్తుల శ్రీధర్, ఉపాధ్యాయులు విమలాదేవి, సూర్య ప్రకాష్, షాహిద అన్వారి, సత్యనారాయణ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

### సూర్యఘర్ ముఫ్త్ బి జిలీ యోజన పథకాన్ని

## సద్వినియోగం చేసుకోవాలి

### పరకాల సబ్ డివిజన్ పోస్టల్ శాఖ ఏఎస్పి జాటోత్ అనంతరామ్ నాయక్



పరకాల, మార్చి 02, సూర్య న్యూస్ : తపాలా శాఖ ఆధ్వర్యం లో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాల ని పోస్టల్ శాఖ పరకాల సబ్ డివిజన్ ఏఎస్పి జాటోత్ అనంతరామ్ నా యక్ తెలిపారు. శుక్రవారం మం డల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి సూర్య గర్ మఫ్త్ బిజిలీ యోజన లబ్దిదారుల ఎంపిక బాధ్యత ను కేంద్ర ప్రభుత్వం తపా లా శాఖ కు అప్పగించిందని చెప్పారు. ఈ స్కీమ్ తో దేశ వ్యా ప్తంగా ఇళ్ల కు సోలార్ రూఫ్ ప్లాంట్లను 40 శాతం సబ్సిడి తో నిర్మించి ఇచ్చి నెలకు 300 యూని ట్ల వరకు ఉచితం సౌర విద్యుత్ ను అందించడమే పథక ముఖ్య ఉద్దేశమన్నారు. దేశంలో కోటి ఇండ్ల పై కప్పుల పై సోలార్ల ప్లేట్ల ను అమర్చడమే లక్ష్యంగా పథకాన్ని చేపట్టడం జరిగిందన్నారు. దీంతో సౌర విద్యుత్ వినియోగం మరింతగా విస్తరించి సామాన్య ప్రజల పై కరెంటు చార్జీల భారం తగ్గుతుందన్నారు. తపాలా శాఖ సిబ్బంది సహకారంతో ఈ పథకంలో లబ్దిదారుల ఎంపిక ప్రక్రి య ప్రారంభమైందని ప్రజలు తమ విద్యుత్ బిల్లు, మొబైల్ నెంబర్ తదితర వివరాలు తపాలా సిబ్బంది కి అందిస్తే వివరాలను ఆన్లైన్ లో నమోదు చేస్తారని తెలిపారు. కార్య క్రమంలో పోస్టల్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

### కాంగ్రెస్ నాయకుడు బొడ్డు వెంకన్న



మరిపెడ,మార్చి 02,మేజర్ న్యూస్(సూర్య):కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీఠ వేస్తోందని,అందులో భాగంగానే ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్ చొరవతో గ్రామాల్లో అంతర్గత రహదారులు వేస్తున్నట్లు కాంగ్రెస్ నాయకుడు బొడ్డు వెంకన్న అన్నారు.శనివారం మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి గ్రామంలో రూ.5లక్షలతో ఎమ్మెల్యే నిధులు రూ.5లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకన్నమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని, అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 4గ్యారం టీలను అమలు చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రవాణ సౌకర్యం, వానా కాలంలో బురద రహదారులు ఉండకుండా అంతర్గత రహదారులు కూడా వెను వెంటనే నిర్మిస్తుందన్నారు. ప్రజలకు ఎల్లప్పడు అందుబాటులో ఉంటూ పని చేయటమే తమ లక్ష్యమన్నారు. భవిష్యత్ లో గ్రామస్తులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బీ.మధుకర్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు జర్పలు బాలాజీ కుమార్, మాజీ సర్పంచ్ మద్దోజు వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ఉల్లోజు జానయ్య, బంటు ఉప్పలయ్య, చింతోజు ధనమ్మ, బొడ్డు వీరన్న, లూనవత్ వెంకన్న,మద్దోజు మురళికృష్ణా, బొడ్డు ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాద రావు జయంతి వేడుకలు



మహా ముత్తారం మార్చి 2 మేజర్ న్యూస్ సూర్య : స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీ దుద్దిళ్ళ శ్రీపాద రావు 87 వ జయంతి వేడుకలను మహాముత్తారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో శ్రీపాద రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించి కేక్ కట్ చేశారు. అనంతరం పక్కల సడవలి, మాట్లాడుతూ స్వర్గీయ శ్రీపాదరావు మంథని నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, బీసీ సెల్ మహిళా నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సంఘం మహిళ లక్షాధికారి కావాలి

## జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దయాకర్

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఆశాజ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలో సమాఖ్య అధ్యక్షురాలు ఖర్దూరి హైమ అధ్యక్షతన లకుపథి దీదీ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దయాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దయాకర్ మాట్లాడారు. మహిళలు లక్షాధికారులు అయ్యే విధంగా ప్రాజెక్టుపరంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని, మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదగడం ద్వారా భారతదేశ ఆర్థిక ప్రగతిలో మహిళలు క్రియాశీలకం కావాలనే ఉద్దేశంతో జాతీయస్థాయిలో లక్పతి దీదీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎర్రబెల్లి వేణు ఏపీఎంలకు శిక్షణలో జీవనోపాదులను గుర్తించడం వాటిని మెరుగుపరచడం అదనపు ఆదాయాల కోసం ప్రాజెక్టుపరమైన శిక్షణ, సహకారం, మొదలగు అంశాలపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ మాట్లాడుతూ మహిళా సంఘాల సమన్వయంతో వివోఏ లు లకుపతి దీదీ సంబంధించిన ప్రణాళికలను తయారు చేసి, ప్రాజెక్టుకు సమర్పించాల్సిందిగా తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రాజెక్టుపరమైన అంశాలలో మండలం 100శాతం సాధించిందని ఇదే స్ఫూర్తితో లోకోస్ పూర్తి చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కట్టయ్య, మంజుల, సుజాత, శ్రీలత, సమైక్య సిబ్బంది పుష్పాల రజిత, ఉమా, వి ఓ ఏ లు సుధ, మంజుల, అస్మా, జ్యోతి, శ్యామ్, మహేందర్, రమేష్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.



### అమ్మాపురం గ్రామంలో ఆడపడుచులకు

## ఇంటింటి చీరల పంపిణీ

### హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

### చారిటబుల్ ట్రస్ట్ ద్వారా

తొర్రూర్ మార్చ్ 02. మేజర్ న్యూస్ . (సూర్య): తొర్రూర్ మండలం లోని అమ్మాపురం గ్రామంలో ఆడపడుచులకు ఇంటింటికి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టినారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మామిడాల .యశస్విని రెడ్డి, తోపాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు పాల్గొన్నారు. మండల పార్టీ ముఖ్య నాయకులు ,యూత్ నాయకులు ,గ్రామ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ అడిషనల్ కలెక్టర్

## (రెవెన్యూ)గా ఎ. వెంకట్ రెడ్డి



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 02, మేజర్ న్యూస్ : హనుమకొండ అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) గా ఎ. వెంకట్ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట నుంచి బదిలీ పై హనుమకొండ జిల్లా కు వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న అడిషనల్ కలెక్టర్ గా పని చేసిన మహేందర్ జీ బదిలీ పై ములుగు జిల్లా కు వెళ్లారు. అడిషనల్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వెంకట్రెడ్డిని రెవెన్యూ , కలెక్టరేట్ అధికారులు , సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## వయో వృద్ధులకు అండగా ఉండాలి

### పరకాల ఆర్డిఓకు మెమోరాండం

### పరకాల సిఐ ని ఘనంగా సన్మానించిన వయో వృద్ధుల సంక్షేమ సంఘం నేతలు



పరకాల, మార్చి 02, సూర్య న్యూస్: తల్లిదండ్రులు వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం 2007 ను పురస్కరించుకొని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వయో వృద్ధులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తూ శనివారం వయో వృద్ధుల సంక్షేమ సంఘం సభ్యులు పరకాల ఆర్డిఓ కు మెమోరాండం అందచేశారు. అనంతరం సోమారం జరిగే వయో వృద్ధల అవగాహన సదస్సుకు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరుతూ ప్రచురించిన కరపత్రాన్ని ఆర్డిఓ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

### పరకాల సిఐకి ఘన సన్మానం...



వయో వృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం పరకాల స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా నూతనంగా విధుల్లోకి చేరిన రవిరాజు ను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రేపల్లె నరసింహారావు, బూసి ప్రభాకర్ రెడ్డి, కోడెపాక సమ్మయ్య, సుధాకర్, ఎస్ రామన్న, పోరండ్ల కైలాసం , బాణాల మొగిలి పాల్, రఘువ రెడ్డి, పిట్ట వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి కార్పోరేషన్

## పెండింగ్ రుణాలు విడుదల చేయాలి



మహబూబాబాద్ టౌన్,మార్చి02, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లలోని 2018 నుండి పెండింగ్ ఉన్న ఎస్సి కార్పోరేషన్ పెండింగ్ రుణాలు కొత్త ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఎస్సి కార్పొరేషన్ రాష్ట్ర జనరల్ మేనేజర్ ఆనంద్ కు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లబ్ధిదారులు శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి ఎమ్మార్పీఎస్ దండోరా రాష్ట్ర అధికార ప్రతినిధి కొండ్ర ఎల్లయ్యలు మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ 2018 – 19 మరియు 2020 – 21 లబ్ధిదారులకు సబ్సిడీ రుణాలు విడుదల చేయాలని గత మూడు సంవత్సరాల నుండి రుణం మంజూరి అయినప్పటికీ సబ్సిడీ నిధులు విడుదల కాకపోవడంతో నిరుద్యోగులుగా కూలి పనులు చేసుకుంటున్నారని చెప్పారు లబ్ధిదారుల కు రుణాలు అందితే కొంత మెరుగైన జీవితం గడుపుతారని చెప్పారు గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఈ ప్రభుత్వం నిధులు విడుదల చేసి ఆదుకోవలన్నారు.దళితులకుఎస్సీ కార్పొరేషన్ పెండింగ్ రుణాలను అర్థిక పరిస్థితి మెరుగుపరుచుకునే మహా అవకాశం అన్నారు దానిని నిర్లక్ష్యం చేయవద్దు అన్నారు .వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోపల రాజశేఖర్, బండ్ల శాంతి కిరణ్, చిలుక మనోజ్, దేవి, ఉపేందర్, నిరుడు బాలరాజు, ఎడెల్లి రంజిత్, కోపిల్ల చంటి, బాష్పంగు సుగుణమ్మ, మునపర్ల పుల్లయ్య, పట్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల త్యాగాలకు గుర్తింపే మహిళా దినోత్సవం

### ఐ. సి. డి. ఎస్. సూపర్వైజర్ అఫ్రీన్

ఏటూరు నాగారం మార్చి 2మేజర్ న్యూస్ సూర్య: మహిళలు వారి త్యాగాలకు గుర్తింపుగా జరుపుకునేదే మహిళ దినోత్సవం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆఫ్రిన్ తెలిపారు .ఈనెల 8న నిర్వహించబడే ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని మానసపల్లి 2 లో నాలుగు అంగన్వాడి కేంద్రాల పరిధిలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈనెల ఒకటి నుండి 8 వరకు కార్యక్రమాలను జరుపుకోవాల్సి ఉండగా రెండో రోజులో భాగంగా జరుపుకునే ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ హాజరై మాట్లాడుతూ స్త్రీ లేకపోతే సృష్టి లేదని సమాజానికి మనుగడ లేదని తెలిపారు. .అలాంటి స్త్రీలు ప్రస్తుతం సమాజంలో అనేక అవమానాలకు అనుమానాలకు గురవుతూ వారి





జీవితాలు అర్ధాంతరంగా ముగిసిపోతున్నాయి అన్నారు. విద్య వైద్యం రాజకీయంగా ఇలా అన్ని రంగాల్లో మహిళలు పురుషులకు దీటుగా విజయం సాధిస్తున్నారన్నారు. సమానత్వం మహిళల హక్కుల కోసం ఒక శతాబ్దం క్రితమే పోరాటం మొదలై నేటికీ కొనసాగుతుందన్నారు. భారతదేశం యొక్క మహిళ అభివృద్ధి మంత్రిత్వ శాఖ పిల్లలు మహిళల శ్రేయస్సును ప్రోత్సహించడానికి ఈ మహిళా దినోత్సవం స్థాపించబడిందన్నారు. సమాజంలో ఏ సమస్య అయినా పరిష్కరించాలంటే అవగాహన కీలకమని అది కేవలం మహిళలకు ఉందన్నారు. మహిళలు వారి ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి స్త్రీలను గౌరవంగా ప్రేమగా చూసేందుకు మహిళా దినోత్సవం గురించి పిల్లలు నేర్చుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సరోజ, భవాని, వసంత, లలిత కుమారి లతోపాటు అంగన్వాడి కేంద్రాల లబ్ధిదారులు పిల్లలు పాల్గొన్నారు.

# ధరణి పోర్టల్‌లో పెండింగ్ దరఖాస్తులను
# పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలి

### హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఏ. వెంకట్ రెడ్డి

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 02, మేజర్ న్యూస్ : ధరణి పోర్టల్ లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తహాశీల్దార్ల ను ఆదేశించారు. శనివారం సాయంత్రం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని తహాశీల్దార్లతో అదనపు కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులపై జిల్లాలోని ఆయా మండలాల్లోని గ్రామాలలో ప్రత్యేక బృందాలు సర్వే చేస్తున్నాయని చెప్పారు. ఈనెల 9 వ తేది వరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో పరకాల ఆర్డిఓ నారా యణ, జిల్లాలోని ఆయా మండలాల తహాశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.





# పర్వతగిరి మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో
# ఎమ్మెల్యే నాగరాజు చిత్రపటానికి పాలాభిషేకం

పర్వతగిరి (మార్చ్ 2 )సూర్య న్యూస్ : యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి మరియు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రేపల్లె రంగనాథ్ గారి ఆదేశాల మేరకు విడుదల చేసిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ పై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మరియు వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం పర్వతగిరి మండల యూత్ విభాగం ఆధ్వర్యంలో చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి గారు రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన ధ్యేయంగా ముందుకు వెళుతూ 75 రోజుల్లో మెగా డీఎస్సీని 11062 ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. గడిచిన టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు గొర్రెలు మరియు బర్రెలు ఇచ్చి అవమానపరచడమే కాకుండా ఏడు సంవత్సరాల నుండి ఒక ఉద్యోగం నోటిఫికేషన్ కూడా వెయ్యకపోవడం విడ్డూరంగా ఉంది.అంతేకాకుండా మొన్న జరిగిన ఎన్నికల ముందు 11 వేలకు పై చిలుకు ఖాళీగా ఉంటే కేవలం 5 వేల ఉద్యోగ నోటిఫికేషన్ తో చేతులు దులుపుకున్న ప్రభుత్వానికి నిరుద్యోగులు మరియు ప్రజలు తగిన బుద్ధి చెప్పి ఓడించిన వారికి ఇంకా బుద్ధి రాకపోగా నిన్న మొన్న ఏర్పాటు కాబడిన కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం ఎంతవరకు సరి కాదని వారు అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నీరటి ప్రశాంత్, వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు పంతంగి దేవేందర్, పిట్టల లోకేష్, గొడుగు వినయ్, రాము, పృధ్వి, స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, సీనియర్ నాయకులు రంగు వెంకన్న, కత్తుల ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు






# ప్రజాభిమానాన్ని చూరగొన్న గొప్ప నేత దుద్దిళ్ల శ్రీపాదరావు



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 02, మేజర్ న్యూస్: ప్రజాభిమానాన్ని చూరగొన్న మహానేత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు అని శాసన మండలి డిప్యూటి చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతిని ఘనంగా నిర్వహించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డితో కలిసి డాక్టర్ బండా ప్రకాశ్ మాజీ స్పీకర్ శ్రీపాదరావు చిత్ర పటానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తన నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించ డంతో పాటు ప్రజలకు అనేక సేవలను అందించారని చెప్పారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో శాసన సభ స్పీకర్‌గా పని చేయడం గొప్ప విషయమన్నారు. శాసన సభను నడిపించడంలో స్పీకర్గా శ్రీపాదరావు హుందాగా వ్యవహరించారని తెలిపారు. ఆయన తనయుడైన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిత్యం ప్రజలతో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గా శ్రద్ధా శుక్లా , ట్రైనీ ఐపిఎస్ శుభం నాగారలే, డిఆర్ఓ వైవి గణేష్, డిఆర్డిఓ నాగ పద్మజ, జిల్లా అగ్నిమాపక అధికారి భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మ వారిని దర్శించుకున్న టాలీవుడ్ హీరో గోపీచంద్





హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 02, మేజర్ న్యూస్: వరంగల్ మహా నగరంలోని చరిత్ర ప్రసిద్ది గాంచిన భద్రకాళి దేవస్థానాన్ని శనివారం ప్రముఖ టాలీవుడ్ హీరో గోపిచంద్ సందర్శించి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పూజానంతరంహిరో గోపి చంద్‌కు అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి ప్రసాదం అందచేశారు.



# పార్లమెంటు ఎన్నికల విధులు నిర్వర్తించేందుకు

# నోడల్ అధికారులు సంసిద్ధం కావాలి



మహబూబాబాద్ టౌన్,మార్చి02, మేజర్ న్యూస్ (సూర్య): పార్లమెంటు ఎన్నికల విధులు నిర్వర్తించేందుకు నోడల్ అధికారులు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నోడల్ అధికారులను ఆదేశించారు.శనివారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో రానున్న పార్లమెంట్ ఎన్నికల విధులపై సంబంధిత జిల్లా నోడల్ అధికారులకు అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు నోడల్ అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల విధులపై భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను విడుదల చేసిందని నోడల్ అధికారులకు పంపడం జరిగిందన్నారు. పోలింగ్ విధులకు కావలసిన సిబ్బంది వివరాలతో నివేదిక రూపొందించాలన్నారు. ఎన్నికల శిక్షణా తరగతులు నిర్వహించేందుకు జిల్లాలో 12 మంది మాస్టర్ ట్రైనర్లు ఉన్నారని మహబూబాబాద్ నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనూ, డోర్నకల్నియోజకవర్గానికి సంబంధించి మరిపెడ లోని మోడల్ స్కూల్లో ఎన్నికల శిక్షణ తరగతుల ఏర్పాటుకు చర్యలు తీసు కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల పోలింగ్ విధులు కేటాయించిన నిర్వహణ తేదీలలో పాల్గొనని సిబ్బందికి కూడా తప్పనిసరిగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ సమావేశం నిర్వహించడం జరిగిందని స్టాటిస్టికల్ సర్వేలన్స్ టీం, ఫ్లయింగ్ స్క్వాడ్ సర్వేలన్స్ టీమ్, వీడియో సర్వలెన్స్ టీం లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు ప్రతి నియోజకవర్గానికి మూడు టీంలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎన్నికల అబ్జర్వర్లకు మోడల్ అధికారులుగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారితో పాటు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కి విధులు కేటాయించడం జరిగిందన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు సరిపోను ఈవీఎంలు సిద్ధం చేసినట్లుతెలియజేశారు. ఎన్నికల విధులకు కావలసిన వాహనాలను సమకూర్చాలని ఆర్టిఏ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా 18 సంవత్సరములు పైబడిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా మహిళా ఓటర్లు సంఖ్య పెరిగేందుకు స్వయం సహాయక సంఘాల సహకారం తీసుకోవాలన్నారు గ్రామాలలో చునావు పాఠశాల రంగోలి ర్యాలీలు వంటి కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో ఓటు హక్కు నమోదు విశిష్టతనుతెలియజేయాలన్నారు. ముందుగా ఓటు హక్కు నమోదు తక్కువగా ఉన్న ప్రాంతాలపై దృష్టి పెట్టాలని ఓటర్లను చైతన్య వంతులను చేయాలన్నారు సంకల్ప పత్ర ముద్రించి స్కూల్ విద్యార్థులతో తల్లిదండ్రులకు అందించాలని అవగాహన పరచాలన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు చేపట్టే ప్రచారం వ్యయంపై నమోదు చేయడంలో అధికారులు అవగాహన పొందాలన్నారు. ఎన్నికలలో ప్రజలు అందజేసే ఫిర్యాదులు అవసరమైన సమాచారం తెలిపేందు కుసలహాలు అందించేందుకు కంప్లైంట్ సెల్ ను ఏర్పాటు చేసేందుకు సిబ్బంది సామాగ్రి ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలీస్ శాఖ అధికారులు వలనర్బుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై నివేదిక ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, జడ్పీ సీఈవో రమాదేవి, డిఆర్డిఓ పురుషోత్తం జిల్లా నోడల్ అధికారులు ఎన్నికలు విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది బీఆర్ఎస్ పాలనలో..తెలంగాణ రాష్ట్రాన్ని శతాబ్ది వెనక్కి నెట్టింది

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్..జిల్లా నాయకులు తక్కల్లపల్లి రాజు

మొగుళ్ళపల్లి మార్చి 2 మేజర్ న్యూస్ సూర్య: దశాబ్ది బీఆర్ఎస్ పాలనలో..తెలంగాణ రాష్ట్రాన్ని శతాబ్ది వెనక్కి నెట్టిందని చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కల్లపల్లి రాజులు అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాల అమలులో భాగంగా పేదల ఇళ్లలో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో గృహలక్ష్మి క్రింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ మరియు మహాలక్ష్మి పథకం క్రింద సబ్సిడీతో రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించగా.. శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి బండి సుదర్శన్ గౌడ్, తక్కల్లపల్లి రాజులు మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టుకుంటూ. .ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నా డన్నారు. బీఆర్ఎస్ పాలనలో అరిగోసను అనుభవించిన తెలంగాణ ప్రజలు.. తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తేనే..తమ బతుకులు బాగుపడతా యని..ఇందిరమ్మ రాజ్యం వస్తుందనే ధీమాతో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్నార న్నారు. తొమ్మిదిన్నర ఏళ్ల కాలంలో బీఆర్ఎస్ పార్టీ సాధించలేనిది..కేవలం రెండు నెలల వ్యవధిలోనే కాంగ్రెస్ పార్టీ సాధించి చూపించడంతో..బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక..ప్రజలను తప్పుదోవ పట్టించి..పబ్బం కడుపుకోవాలను కుంటున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మొగుళ్లపల్లి టౌన్ ప్రెసిడెంట్ క్యాతరాజు రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ రఫీ, రక్తాని గోపాల్ రావు, బండారి కొమురయ్య, మాజీ సర్పంచులు ఏకాంబ సుగుణ-రామారావు, యుగంధర్, మండల నాయకులు చంద్రారెడ్డి, పెంతల మధుకర్, గాజుల పరుశురాములు, దొమ్మాటి ఓదేలు తదితరులు పాల్గొన్నారు.





## స్పీకర్ పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు శ్రీపాదరావు

మహబూబాబాద్ టౌన్, మార్చి02, మేజర్ న్యూస్ (సూర్య): శ్రీపాదరావు స్పీకర్ పదవికి వన్నెతెచ్చిన మహానుభావుడని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శనివారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయ సమావేశ మందిరంలో స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 87వ జయంతి ఉత్సవాలను ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిబద్ధత కు మారుపేరుగా స్పీకర్ పదవికి వన్నె తెచ్చిన మహనీయుడని తెలియజేసారు. గ్రామ సర్పంచ్ గా ప్రస్థానం మొదలుపెట్టి అంచెలంచెలుగా మహోన్నత స్థానమైన స్పీకర్ పదవి నదిష్టించి వన్నె తెచ్చారన్నారు.పదవి ఏదైనా అందులో రాణించి గుర్తింపు పొందినవారు ప్రజల గుండెల్లో నిలిచిపోతారని, ప్రతి ఒక్కరూ ఆ మహనీయుని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా అధికారులు పాల్గొని మహనీయుని చిత్ర పటానికి పుష్ప దళాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి వెంకటరమణ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నూతనంగా బాధ్యతలు చేపట్టిన చెన్నారావుపేట ఎస్సై గూడ అరుణ్ ను ఎంసిపిఐయు చెన్నారావుపేట మండల కార్యదర్శి, విద్యార్థి సంఘ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ , సభ్యులు నాంపల్లి రాజులు మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మూడు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించిన గిరిజన యువకుడు

### అభినందించిన పంచాయతీ కార్యదర్శి వికాస్ గౌడ్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలం లోని కాల్ నాయక్ తండా గ్రామానికి చెందిన బాదావత్ రవిలాల్ అనే గిరిజన యువకుడు ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాడు. ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన జూనియర్ లెక్చరర్, పిజిటి, టిజిటి ఫలితాలలో మూడింటిలోనూ అర్హత సాధించాడు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ కార్యదర్శి గొడిశాల వికాస్ గౌడ్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో శనివారం బాదావత్ రవిలాల్కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కష్టపడి చదివి పేదరికాన్ని లెక్కచేయకుండా మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినందుకు ప్రత్యేకంగా అభినందించారు. రావిలాల్ చదువుకుంటూనే ఉపాధి హామీ పథకంలో మెట్ గా పనిచేస్తున్నట్లు తెలిపారు ఇతని విజయంతో తండాలోని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లావుడియా తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల భూసేకరణ పనులు

# వేగవంతంగా చేయాలి

### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 2 మేజర్ న్యూస్ (సూర్య)జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ పనులను వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ,ఇరిగేషన్, రైల్వే, జాతీయ రహదారి అధికారులతో భూసేకరణ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నేషనల్ హైవే అభివృద్ధి పనులూఏ 163 వరంగల్ నుండి ఖమ్మం, అలాగే కాజిపేట్ నుండి విజయవాడ మధ్యన థర్డ్ లైన్ నిర్మాణానికి భూసేకరణ పనుల్లో వేగం పెంచాలన్నారు. లాండ్ ఆక్విజేషన్ పెండింగ్ పనులు అన్నీ త్వరితగతిన పూర్తి కావాలని, పురోగతిపై వారంలోగా సమీక్షించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, నర్సంపేట ఆర్డీవో కృష్ణావేణి, కుడా ప్రాజెక్ట్ అధికారి అజిత్ రెడ్డి, ఇరిగేషన్ ఈఈ లు సాల్మన్, ఆంజనేయులు, రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## గ్రామాల్లోని సమస్యలను సమన్వయంతో పరిష్కరించుకోవాలి



పర్వతగిరి (మార్చ్ 2) సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను సంబంధిత అధికారులు సమన్వయం చేసుకొని పరిష్కరించాలని పర్వతగిరి ఎంపీపీ లూనావత్ కమల పంతులు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అన్ని గ్రామాల శాఖలలోని అధికారులు సమస్యల పైన చర్చ గోష్టి నిర్వహించుకున్నారు. పర్వతగిరి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన మండల సర్వ సభ్య సమావేశానికి ఎంపీపీ శ్రీమతి కమలాపంతులు అధ్యక్షత వహించగా జిల్లా పరిషత్ కోఆప్టెడ్ సభ్యులు మహమ్మద్ సర్వర్, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు, ప్యాక్స్ చైర్మన్లు గొర్రె దేవేందర్, మోటపోతుల మనోజ్ గౌడ్, ఎంపీడీవో శంకర్ నాయక్, తహసిల్దార్ వెంకటస్వామి అతిధులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో మండల ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొని శాఖల పరంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ఎంపీటీసీలు అధికారులను అడిగి సమాధానం రాబట్టారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు పలు గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూర్ లో బిజెపి విజయ సంకల్ప యాత్ర బహిరంగ సభ

### ముఖ్యఅతిథిగా మాజీమంత్రి ఈటల రాజేందర్

తొర్రూర్ మార్చ్ 2 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ పట్టణంలో బి.జె.పి. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంకల్పయాత్ర లో భాగంగా స్థానిక శక్తి స్థల్ (వేణుగోపాలస్వామి మైదానం) లో భారీ బహిరంగ ఏర్పాటు చేయడం జరిగినది ఈ బహిరంగ సభలో మాజీ మంత్రి బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి మూడోసారి అఖండ విజయం సాధించడం ఖాయమని ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలని దేశమంతా కోరుకుంటున్నారని తెలిపారు మోసపూరిత వాగ్దానాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని హామీలు అమలు చేయకపోతే కేసిఆర్ కు ఏ గతి పట్టిందో అదే దుర్గకి రేవంత్ రెడ్డికి పడుతుందని తెలిపారు ఆరోగ్యారంటీలో అమలు తో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని,ఆసరా పింఛన్లు, 2000 నుండి 4 వేలకు పెంచుతామని, మహిళలకు 2,500 మహాలక్ష్మి పథకం రైతులకు రెండు లక్షల రుణమాఫీ ,వంటి హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విజయ సంకల్ప యాత్రకు తెలంగాణలో విశేషమైన స్పందన వచ్చిందని, తెలంగాణలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పది కి పైగా సీట్లు గెలవబోతుందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గం కన్వీనర్ పూసాల శ్రీమాన్ ,సభాధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బి.జె.పి. రాష్ట్ర కార్యదర్శి ఎస్. ప్రకాష్ రెడ్డి ,మహనుకోట, జనగామ ,జిల్లా అధ్యక్షులు వై. వెంకటేశ్వరరావు ,ఆరుట్ల. దశమంతరెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రరావు ,కె. వి .ఎల్ .ఎన్ .రెడ్డి ,తోరూర్ శాఖ అధ్యక్షుడు పల్లె .కుమార్, రాష్ట్ర జిల్లా నాయకులు కర్ర. శ్రీనివాసరెడ్డి ,దామోదర్ రెడ్డి, వెంకన్న ,కౌన్సిలర్. కొలుపుల. శంకర్ ,రంగు .రాము, మహేందర్, కోటేశ్వర్, దుబ్బ. రాజశేఖర్,అలిసేరి .రవిబాబు, రచ్చ. కుమార్ ,సాయిని. ఝాన్సీ, సోమన్న, సురేష్ ,రవి, ఉపేందర్ ,సంతోష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఏకశిల హై స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్



హనుమకొండ టౌన్, మార్చ్ 2, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే సాంప్రదాయ పండుగలు పండుగలకు సంబంధించి చేసే పిండివంటలు, నైవేద్యాలు ఆహారపదార్థాలకు ఒక ప్రత్యేకతతో పాటు మంచి ఆరోగ్యం కూడా దాగి ఉంది అని ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరీ తిరుపతి రెడ్డి అన్నారు. హన్మకొండ కె.యు.సి రోడ్ లోగల ఏకశిల హైస్కూలో ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు వివిధ పండుగలకు సంబంధించిన ఆహారపదార్థాలు పులిహోర, దద్దోజనం, కేసరి, సేమియా, పరమాన్నం, భక్ష్యాలు, గారెలు, నువ్వుల పల్లీల లడ్డూలు, మిల్లేట్స్ కేక్ లతో పాటు రకరకాల పిండి వంటలు తమ తల్లిదండ్రుల సహకరంతో తయారుచేసుకొని పాఠశాలకు తీసుకొచ్చి ప్రదర్శించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు తమ ఆహారపదార్థాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరీ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రోజు రోజుకి మారుతున్న మనిషి జీవన విధానంలో ఆహారపు అలవాట్లలో కూడా చాలా మార్పులు వచ్చాయని, మన సాంప్రదాయ వంటలలో అనేక రహస్యాలు దాగున్నాయని అన్నారు. అందుకనే పూర్వం మన పెద్దవారు ఎంత వయస్సు వచ్చిన ఆరోగ్యంగా ఉండేవారని తెలిపారు . కావున బయట లభించే జంకు ఫుడ్ ను కాకుండా ఇంట్లో చేసే ఆరోగ్యానికి మేలు చేసే ఆహారపదార్థాలను మాత్రమే తీసుకోవాలని పిల్లలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి , ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు స్వప్న, స్వాతి, కల్పన, సుమలత, జ్యోతి, మమత, వేణుగోపాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలపై ఉక్కు పాదం మోపుతున్న కేంద్రం

కేసముద్రం, మార్చి 2, మేజర్ న్యూస్ (సూర్య): కార్మికులు సాధించుకున్న చట్టాలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుంద ని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో ఏఐటీయూసీ అనుబంధ ట్రాన్స్ పోర్ట్ హమాలీ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ..సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు అనేక సంవత్సరాల నుండి వివిధ సమస్యలతో సతమతమవుతున్నారన్నారు.కార్మిక హక్కులను, చట్టాలను అనేక పోరాటాల ద్వారా సాధించడం జరిగిందని ఆ చట్టాలను సంస్కరణ పేరుతో పాలకవర్గాలు కాలగర్భంలో కలపాలని చూస్తున్నాయని విమర్శించారు.కార్పొరేట్, పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండే విధంగా 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి, కార్మిక చట్టాలను మార్పు చేసి కార్మికుల శ్రమను కేంద్ర ప్రభుత్వం దోపిడీ చేస్తుందన్నారు. కార్మికులు వీరోచిత పోరాటం ద్వారా, అనేక త్యాగాలు చేయడం వలన 8 గంటల పని దినాలను సాధించుకోవడం జరిగిందని, కార్మిక అమరవీరుల త్యాగాలను కించపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలుగా మార్పు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైల్వే, రక్షణ, బీమా తదితర ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్, పెట్టుబడుదారులకు అమ్మడం శోచనీయం అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలలో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, హమాలీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం, సామాజిక భద్రత కల్పించాలని, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేయడం మానుకోవాలని, కార్మిక చట్టాలను రద్దు చేయకుండా పకడ్బందీగా అమలు చేయాలని మంద భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల సహాయ కార్యదర్శి దాసరి లింగస్వామి,నల్గొండ వెంకన్న, మౌలానా, చంద్రయ్య, రమేష్, వెంకన్న, ఉప్పలయ్య, హుస్సేన్, రవి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు



## శక్తి సూపర్ షి పోస్టర్ విడుదల చేసిన డిసిసి
## బ్యాంక్ మాజి చైర్మన్ జంగా రాఘవ రెడ్డి




హనుమకొండ టౌన్, మార్చి 2, మేజర్ న్యూస్ : బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ఆలోచనలకు రూపు దాలుస్తూ ఏర్పడిన యువజన కాంగ్రెస్ మహిళా విభాగం శక్తి సూపర్ షి మహిళలు రాజకీయాల్లో రాణించాలని అలాగే మహిళా మణులు స్వయం శక్తితో ముందుకు నడవాలని ఏర్పడిన మహిళా విభాగమైన శక్తి సూపర్ షి కి సంబంధించిన పోస్టర్ ను శనివారం హనుమకొండ హంటర్ రోడ్డు లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జంగా రాఘవ రెడ్డి,వరంగల్ జిల్లా శక్తి సూపర్ షి కోఆర్డినేటర్ గోవిందు శ్వేత లింగం తో కలసి విడుదల చేశారు.ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పక్షాన మహిళలకు అన్యాయం జరిగితే శక్తి సూపర్ షీ విభాగం అండగా ఉంటుందని తెలిపారు. రానున్న రోజులలో మహిళల అభ్యున్నత కొరకు నిరంతరం వారు పనిచేస్తారని అలాంటి మహిళలకు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటానని జంగా రాఘవరెడ్డి తెలిపారు. హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ గోవిందు శ్వేతా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పెద్దలు తనపై నమ్మకం ఉంచి తనకు కల్పించిన అవకాశాన్ని తప్పకుండా వినియోగించి మహిళల పై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి వారికి ఎల్లవేళలా తోడు ఉంటానని తెలిపారు, దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులు ఆగాలంటే ఈ దేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే తమ లక్షమని గోవిందు శ్వేత తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటాం



మొగుళ్ళపల్లి మార్చ్ 2 మేజర్ న్యూస్ సూర్య: నీళ్ల, నిధులు, నియామకాల పేరుతో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసి..సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్లు రాక నిరుద్యోగంతో బాధపడుతూ..తల్లిదండ్రుల వృద్ధాప్యం ఒకవైపు తోడైతే..కుటుంబ భారం మరోవైపు అధికమవడంతో..ఉన్నత చదువులను చదివిన యువతీ-యువకులు కూలీ పనులు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న తరుణంలో..2023 డిసెంబర్ లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం ద్వారా తమ ఆకాంక్షల్ని నెరవేర్చుకోవాలనుకునే లక్ష్యంతో..తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. ఈ క్రమంలో అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా, ఉద్యోగ, ప్రజా సమస్యలపై దృష్టి సాధించి ఒక్కొక్కటిగా నెరవేస్తూ వస్తున్నారు. కాగా ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయడంతో..తెలంగాణలో ఉన్నత విద్యనభ్యసించిన యువతీ-యువకులు ఎగ్జామ్స్ కు ప్రిపేరై..పరీక్షలలో ఉత్తీర్ణులై..జాబ్ ను పొందారు. ఎస్ జి టి లో జాబ్ ను పొందిన మొగుళ్ళపల్లి గ్రామానికి చెందిన భూర అశోక్ విలేకరులతో మాట్లాడారు. ఎన్నో ఏళ్ల కళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుణ్యాన ఫలించిందని, నిరుద్యోగ యువతీ-యువకులు రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటారన్నారు

## మాజీ స్పీకర్ శ్రీపాదరావు ఆదర్శ నాయకుడు



తొర్రూర్ మార్చ్ 2 మేజర్ న్యూస్ ( సూర్య): తొర్రూర్ డివిజన్ కేంద్రంలో బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మాజీ స్పీకర్ శ్రీపాదరావు జన్మదినం మార్చి 2 తేదీన తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం తెలంగాణ ప్రజలకు గర్వకారణమని బొప్పా రాష్ట్ర కార్యదర్శి వింజమూరి. సుధాకర్ తెలిపారు .. శ్రీపాదరావు 1983 నుంచి 3 పర్యాయాలు మంథని నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేశాడని ఉమ్మడి రాష్ట్రంలో స్పీకర్గా పనిచేసి పదవికి వన్నెతెచ్చాడని పేర్కొన్నారు. శ్రీపాద రావు బాటలో ఆయన కుమారుడు రాష్ట్రమంత్రి దుద్దిల్ల. శ్రీధర్ బాబు, నడుస్తున్నాడని రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాడని, కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణుల సంక్షేమానికి పాటుపడటం శుభ పరిణామమణి వివిధ ఆయాలలోని అర్చకులకు దూప దీప నైవేద్యం పథకం కింద వేతనాలు మంజూరు చేయడం స్వాగతించ దగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు, గంగు .నవీన్ శర్మ ,నాయకులు అలహరి .శ్యాంసుందర్, గోవర్ధనం .రాము ,బైరు. లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## వన్య ప్రాణులను రక్షించాలి

కేసముద్రం, మార్చి 2, మేజర్ న్యూస్ (సూర్య): నేడు ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం పురస్కరించుకొని కేసముద్రం మండలంలోని నర్సింహులగూడెం గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వన్య ప్రాణుల రక్షణ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.అలాగే విద్యార్థుల చే వివిధ జంతువుల మాస్కులను ( ఏనుగు,చిరుత, నక్క, సీతాకోక చిలుక,రామ చిలుక,సింహం) ధరించి వారి వారి క్యారెక్టర్స్ ని ప్రదర్శించారు. పాఠశాల హెచ్ఎం.కొడిపాక రమేష్ వన్యప్రాణుల సంరక్షణ కు మానవాళి ఏమి చేయాలో వివరించారు. సహ ఉపాధ్యాయుడు పేరుమాండ్ల ప్రభాకర్ మాట్లాడుతూ.. వన్య ప్రాణులు అంతరించి పోవడం చాలా బాధాకరం అన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అడిషనల్ కలెక్టర్

కాటారం, మార్చ్ 02, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలుర జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ పరీక్ష సజావుగా సాగేందుకు సిబ్బంది సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ బాలకృష్ణ, కాటారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అభినయ్, ఏఎస్ఐ శివకుమార్, కళాశాలను సందర్శించి పరీక్షల జరుగుతున్న తీరును వారు పరిశీలించారు.

## ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు



టేకుముట్ల మార్చి 02 మేజర్ న్యూస్ సూర్య: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు 87 వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్లో స్వర్గీయ దుద్దుల్ల శ్రీపాదరావు చిత్రపటానికి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిబండి రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నూనెటి రమేష్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల క్రాంతి గౌడ్, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు కొలుగూరు అనిల్, మండలంలోని అన్ని గ్రామ శాఖల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట జిల్లా ఆసుపత్రిలో వైద్య కళాశాల నిర్వహణకు చర్యలు

### వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 2 మేజర్ న్యూస్ (సూర్య)నర్సంపేట జిల్లా ఆసుపత్రిలో మెడికల్ కళాశాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్మాణంలో ఉన్న 250 పడకల జిల్లా ఆసుపత్రి నర్సంపేట పనుల పురోగతి పై, ఆసుపత్రిలో తాత్కాలికంగా మెడికల్ కాలేజ్ నిర్వాహనకు మౌలిక సదుపాయాల కల్పన పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మ్యాప్ ను పరిశీలించి బ్లాక్ వైస్ ఆసుపత్రి, మెడికల్ కళాశాల నిర్వహణపై తగు సూచనలు చేశారు.ఇంకను మిగిలియున్న ఫర్నిషింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేసి వైద్య కళాశాల తరగతులు, ఆసుపత్రి ఏప్రిల్ నెలలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.250 పడకలతో నిర్మాణం ఉన్న నర్సంపేట జిల్లా ఆసుపత్రిలోని 3 బ్లాక్ లలో ఒక బ్లాక్ వైద్య కళాశాల కొరకు, 2 బ్లాక్స్ లతో పాటు నర్సంపేట ఏరియా ఆసుపత్రిని ఆసుపత్రికి వినియోగించాలని అన్నారు.ఈ సమావేశంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కిషన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన కార్యదర్శి కృష్ణమూర్తి



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు గ్రామపంచాయతీ కార్యదర్శి ఎంపికయ్యాడు. హనుమకొండ జిల్లా నడికూడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన దొంతుల కాశయ్య-ధనలక్ష్మిల కుమారుడు దొంతుల కృష్ణమూర్తి మండలంలోని కందిగడ్డ తండా గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన గురుకుల ఫలితాలలో జూనియర్ లెక్చరర్, పిజిటి, టిజిటి మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. దీంతో తోటి గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, పలువురు కృష్ణమూర్తిని అభినందించారు.

## మృతురాలి కుటుంబానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు నిశిదర్ రెడ్డి ఆత్మీయ పరామర్శ



మొగుళ్ళపల్లి ఫిబ్రవరి మార్చి 2 మేజర్ న్యూస్ సూర్య: బిజెపి భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి అమ్మమ్మ గుర్రపు లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా శనివారం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిషిధర్ రెడ్డి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు చేవ్వ శేషగిరి యాదవ్, బిజెపి నాయకులు సయ్యద్ గాలిప్, మృతురాలి కుటుంబీకులున్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న సంపెల్లి నరసింగరావు

మొగుళ్ళపల్లి మార్చి 2 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రానికి చెందిన నీరటి మహేష్-నిఖిల రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైన పిఏసిఎస్ చైర్మన్ సంపెల్లి నరసింగరావు నూతన వధూవరులను ఆశీర్వదించి..శుభాకాంక్షలు తెలిపారు. మీ దాంపత్య జీవితం కలకాలం నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పిఏసిఎస్ సీఈవో అప్పం సాగర్ తదితరులున్నారు.

## ఆర్టీఏ కార్యాలయంలో ఘనంగా శ్రీపాద జయంతి వేడుకలు



గణపురం మార్చి 2 మేజర్ న్యూస్ సూర్య: రవాణాశాఖ కార్యాలయంలో శనివారం జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సందాని శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారుఆయన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహా శివరాత్రి 70 ఆలయాల విద్యుద్దీకరణ

### బల్దియా మేయర్ గుండు సుధారాణి

### మహా శివరాత్రి సందర్భంగా ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం



వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 2 మేజర్ (సూర్య)బల్దియా పరిధి లో గల ఆలయాల్లో కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహా శివరాత్రి సందర్భం గా భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా విస్తృత ఏర్పాటు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.ఈనెల 8 వ తేది మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చేయాల్సిన ఏర్పాట్ల పై శనివారం ప్రధాన కార్యాలయంలో వివిధ విభాగాల ఉన్నతాధికారుల తో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో మేయర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రేటర్ పరిధిలోని సుమారు 70 ఆలయాల్లో విద్యుద్దీకరణ చేయాలని అన్నారు. ఆలయాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టాలని, భక్తులకు మంచి నీటి వసతి కల్పించాలని, వీటితో పాటుగా శానిటేషన్ పక్కాగా జరగాలని, ఆలయా ల ప్రాంతం లో గల అప్రోచ్ రోడ్లు సరిగా ఉన్నాయో లేదో క్షేత్ర స్థాయి లో పరిశీలించి మరమత్తులు చేపట్టాలని మేయర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ ఎస్ ఈ లు కృష్ణ రావు ప్రవీణ్ చంద్ర సిఎంహెచ్ఓ డా. రాజేష్ ఈ ఈ సంజయ్ డి ఈ లు రవి కుమార్ సంతోష్ బాబు దయానంద్ సారంగం ఏ ఈ నరేష్ తదితరులు

# సామాజిక సేవను అందరూ బాధ్యతగా తీసుకోవాలి




### కేపీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు

### మానసిక దివ్యాంగులకు సేవ చేయడం ఒక వరం

### రిటైర్డ్ డిజిపి కృష్ణ ప్రసాద్

### మల్లికాంబ మనోవికాస కేంద్రంలో ఘనంగా జన్మదిన వేడుకలు

హనుమకొండ టౌన్, మార్చి 2, మేజర్ న్యూస్: సామాజిక సేవను అందరు బాధ్యతగా తీసుకోవాలని రిటైర్డ్ డిజిపి కృష్ణ ప్రసాద్ అన్నారు. శనివారం ఆయన జన్మదినం సందర్భంగా హనుమకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో మానసిక దివ్యాంగులతో కలసి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మల్లికాంబ మనోవికాస కేంద్రం ద్వారా ఇంత మంది మానసిక దివ్యాంగులకు సేవ చేయడం అభినందనీయం అన్నారు. ఇలాంటి పిల్లలకు సేవ చేస్తే దేవుడికి సేవ చేసినట్లే అని తెలిపారు.కోవిడ్ సమయంలో కేపీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 16 వేల ఆక్సిజన్ సిలిండర్ లను అత్యవసర రోగులకు అందించి ప్రాణాలు కాపాడమని తెలిపారు. 2006లో వికారాబాద్ జిల్లా ఎర్రవల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి మౌలిక వసతులు లేకపోవడం గమనించి పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంతో పాటుగా ఆ గ్రామంలో ఐదో తరగతి వరకే ఉండడం చేత బాలికలు ఐదు వరకే చదివి చదువు మానేస్తున్నారన్న విషయం తెలుసుకొని నాలుగు కిలోమీటర్ల తర్వాత ఉన్న బడికి బాలికలు వెళ్లేందుకు తన సొంత జీతం నుండి 56 సైకిళ్ళు అందించామని తెలిపారు. కేపీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్లికాంబ మనోవికాస కేంద్రం కు ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చక్రవర్తి హాస్పటల్ సిబ్బంది, మల్లికాంబ మానోవికాస కేంద్రం నిర్వాహకురాలు రామలీల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమం పై శిక్షణ

### హై రిస్క్ ప్రాంతాలపై వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లం అప్పయ్య

ములుగు, సూర్యప్రతినిధి మార్చి 2 (మేజర్ న్యూస్): పల్స్ పోలియో విజయవంతానికి వైద్యాధికారులు సిబ్బంది ఆశా వర్కర్లు హై రిస్క్ ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లెం అప్పయ్య కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యాధికారులందరికి పర్యవేక్షణ సిబ్బంది అందరికీ మూడు మార్చ్ 2004 న నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమం పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య శనివారం శిక్షణ ఇచ్చారు. ఇందులో భాగంగా జిల్లాలోని ఐదు సంవత్సరముల లోపు వయసు కలిగిన చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయాలని హై రిస్క్ ప్రాంతాలపై ప్రత్యేకమైన దృష్టి కేటాయించి వారిని గుర్తించి వారికి పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. ఇటుక బట్టి నిర్మాణాలు, మిరపకాయ కల్లాలు, ఫిషర్ మెన్ లాంటి పాకెట్స్ ను గుర్తించి వాటిలో ఉన్న చిన్నారులకు, ఐదు సంవత్సరాలలోపు వారికి పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. జిల్లా





ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ విపిన్ మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమంలో జిల్లాలో ఉదయము 6.50 నిమిషాలకు ప్రతి సెంటర్లో ప్రారంభించాలని సాయంత్రము 6.15 నిమిషములకు ముగించాలని తెలిపారు. ఎవరైనా ఆలస్యంగా వచ్చినా కూడా వారికి పల్స్ పోలియో చుక్కలు అందించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని అన్ని ట్రాన్సిట్ కేంద్రాలలో బస్ స్టాండ్ కేంద్రాలలో పోలియో చుక్కలు అందే విధంగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమానికి జిల్లాలో నీ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పోలియో వ్యాక్సిన్ సరఫరా జరిగిందని, ఐఇసి మెటీరియల్ అన్ని కేంద్రాలకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు , స్థానిక ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి వారిచే ప్రారంభించాలని తెలిపారు. మొదటిరోజు పోలియో కేంద్రం బూతు వద్ద రెండవ రోజు, మూడవ రోజు గృహ సందర్శన చేస్తూ ఇంటింటికి తిరిగి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులను గుర్తించి వారు పోలియో చుక్కలు వేసుకోనట్లయితే వారికి వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులు, స్వచ్ఛంద సంస్థలకు సంబంధించిన వారు, గ్రామాలలోని యూత్ సేవా సంఘాల వారు పాల్గొని అందరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా కోరారు.